www.prajajwalanews.com
# ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక

ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503

హైదరాబాద్ | గురువారం, ఏప్రిల్ 30, 2026 | చీఫ్ ఎడిటర్ : మాదగారి సుగ్రీవుడు | సంపుటి:11 | సంచిక : 258 | పేజీలు: 8 | వెల : రూ.4

పదో తరగతి ఫలితాల్లో




# బాలికల ఆధిక్యం

**బాలుర కంటే 2.19% ఎక్కువ ఉత్తీర్ణత నమోదు**

- మొత్తం ఉత్తీర్ణత 95.15 శాతం చేరిక
- గత ఏడాదితో పోలిస్తే 2.37 శాతం వృద్ధి
- 5.26 లక్షల మంది పరీక్షలకు హాజరు
- జూన్ 5 నుంచి సప్లిమెంటరీల నిర్వహణ

హైదరాబాద్: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఈసారి బాలికలు మరోసారి తమ ప్రతిభను చాటారు. మొత్తం ఫలితాల్లో బాలుర కంటే 2.19 శాతం ఎక్కువగా ఉత్తీర్ణులై ఆధిపత్యం చాటుకున్నారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో మొత్తం ఉత్తీర్ణత శాతం 95.15గా నమోదు కావడం విశేషం. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 2.37 శాతం పెరుగుదలగా అధికారులు తెలిపారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించిన ఈ పరీక్షలకు మొత్తం 5,26,166 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 5,16,815 మంది ఉండగా, ఒకసారి ఫెయిలైన అభ్యర్థులు 9,351 మంది ఉన్నారు. మొత్తం పరీక్షలకు హాజరైన వారిలో 4,97,312 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో రెగ్యులర్ విద్యార్థులు 4,91,774 మంది కాగా, వన్‌టైమ్ అభ్యర్థులు 5,538 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతంలో బాలికలు ముందంజలో నిలిచారు. బాలికల ఉత్తీర్ణత 96.26 శాతం కాగా, బాలుర ఉత్తీర్ణత 94.07 శాతంగా నమోదైంది. ఈ ఫలితాలు విద్యార్థుల కృషితో పాటు పరీక్షల నిర్వహణలో చేసిన మార్పుల ఫలితంగా వచ్చాయని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఈసారి పరీక్షల షెడ్యూల్‌ను సీబీఎస్ఈ తరహాలో రూపొందించడం, ప్రతి పరీక్షకు మధ్య సరిపడ విరామం ఇవ్వడం విద్యార్థులకు సిద్ధమయ్యేందుకు ఉపయోగపడిందని తెలిపారు. పరీక్షల ఫలితాలను ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు కలిసి ఎస్‌సీఈఆర్‌టీలో విడుదల చేశారు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా

(మిగతా 2వ పేజీలో)

# తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సీఎం గ్రీన్‌సిగ్నల్

## 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి ఆమోదం

- 100 టీఎంసీల నీటిని ఎల్లంపల్లికి మళ్లించే లక్ష్యం
- మహారాష్ట్రతో తక్షణ చర్చలకు అధికారులకు ఆదేశాలు
- కేంద్ర సహకారంతో అనుమతులు సాధించాలనే వ్యూహం
- తక్కువ వ్యయంతో గ్రావిటీ ద్వారా నీటి తరలింపుపై దృష్టి
- మేడిగడ్డ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలన్న సీఎం ఆదేశం



హైదరాబాద్: ప్రాణహిత--చేవెళ్ల పథకానికి కొత్త ఊపిరి పోస్తూ ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 150 మీటర్ల ఎత్తుతో నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 100 టీఎంసీల నీటిని ఎల్లంపల్లి వైపు మళ్లించే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. నిర్మాణం వల్ల పొరుగు రాష్ట్రం మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగా ఉంటుందని అంచనా వేస్తూ, అవసరమైతే పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో తక్షణ చర్చలు ప్రారంభించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ అంశంపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో నీటిపారుదల, వ్యవసాయ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రాజెక్టు నిపుణులు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలు, నీటి వినియోగ సామర్థ్యం, వ్యయ అంచనాలు తదితర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థ సమగ్ర నివేదికను సమర్పించింది. వివిధ ఎత్తులపై నిర్మాణం చేస్తే కలిగే లాభనష్టాలను వివరించిన అనంతరం, 150 మీటర్ల ఎత్తు ఉత్తమ ఎంపికగా నిపుణులు సూచించారు. మునుపటి ప్రణాళికల ప్రకారం ఈ ప్రాంతంలో 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణం ప్రతిపాదించబడింది. అయితే కాళేశ్వరం పునర్వ్యవస్థీకరణ తర్వాత నీటి మళ్లింపును తగ్గిస్తూ ప్రాజెక్టు రూపురేఖలు మారాయి. ప్రస్తుతం మళ్లీ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా పాత నిర్మాణాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాల్వలు, మౌలిక వసతులను ఉపయోగించుకునేందుకు ఈ కొత్త ప్రతిపాదన ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు వివరించారు. ప్రాజెక్టు అమలుతో ఆదిలాబాద్‌తో పాటు పరిసర మెట్టప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందుబాటులోకి వస్తాయని

(మిగతా 2వ పేజీలో)

## కవితకు 'టీఆర్ఎస్' షాక్.. పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!



- ఈసీకి తెలంగాణ రాజ్య సమితి అధ్యక్షుడి లేఖ
- 2023లోనే తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్)ని రిజిస్టర్ చేయించినట్లు వెల్లడి
- టీఆర్ఎస్ పేరుతో మరో పార్టీని రిజిస్టర్ చేస్తే తనకు నష్టం జరుగుతుందని వెల్లడి




## తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులకు రూ.1,000 కోట్ల బకాయిలు విడుదల

- 2025 అక్టోబర్ వరకు ఉన్న పెండింగ్ బకాయిలు క్లియర్ చేసిన ప్రభుత్వం
- నిధులు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ
- భవిష్యత్తులో చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు నిర్ణయం

## అన్న ప్రేమ వ్యవహారం.. మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

- వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు
- అన్నపై ప్రియురాలు ఇచ్చిన వేధింపుల కేసులో చెల్లెలి పేరు
- ధారూరులో అద్దె గదిలో ఉరేసుకుని బలవన్మరణం





## ఇక నుంచి నేను మంచివాడిగా ఉండబోను

**:: రైఫిల్ పట్టుకుని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక!**

- చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించడం లేదని విమర్శ
- అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని వ్యాఖ్య
- ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందన్న ట్రంప్

# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ సమర శంఖం

- డిక్లరేషన్ల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలనే నిర్ణయం
- మే 6న వరంగల్, 9న హైదరాబాద్‌లో కీలక సమావేశాలు
- కాంగ్రెస్ సభల చోట్లే ప్రతిస్పందన సభల వ్యూహం
- క్షేత్రస్థాయిలో పోరాటాలకు పార్టీ సన్నద్ధం
- రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా కార్యాచరణ వేగం
- సభ్యత్వ నమోదు, కమిటీలు, శిక్షణపై సమాంతర దృష్టి

హైదరాబాద్: సంస్థాగత బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తూనే ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలను మరింత ఉధృతం చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇటీవల జరిగిన సమావేశాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల తర్వాత ఏర్పడిన ఉత్సాహంతో ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా కార్యాచరణను వేగవంతం చేస్తోంది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్ల అమలుపై ప్రభుత్వం నిలదీయాలని వ్యూహరచన చేపట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ డిక్లరేషన్ సభలు జరిగిన ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుని అక్కడే ప్రతిస్పందన సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తొలి విడతగా మే 6న వరంగల్‌లో రైతు డిక్లరేషన్ అమలుపై

(మిగతా 2వ పేజీలో)





# బెంగాల్‌లో హోరాహోరి!

- ఎగ్జిట్ పోల్స్ అంచనాల్లో తీవ్ర గందరగోళం
- దీదీదే ఆధిపత్యమని కొన్ని.. కమలమే ముందంటూ మరికొన్ని
- తమిళనాడులో స్టాలిన్‌కు మళ్లీ అవకాశం అంటున్న సర్వేలు
- కేరళలో మార్పు గాలులు.. కాంగ్రెస్ కూటమికే జోరు
- అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీయేకు అనుకూల సంకేతాలు
- ఐదు రాష్ట్రాల్లో ఫలితాలపై ఉత్కంఠ పరాకాష్టకు

న్యూఢిల్లీ: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీకి గెలుపు ఖాయం అంటూ కొన్ని సర్వేలు స్పష్టం చేయగా, మరికొన్ని మాత్రం భారతీయ జనతా పార్టీ ఈసారి ఆధిక్యం సాధిస్తుందని అంచనా వేయడంతో స్పష్టత కరువైంది. దశాబ్ద కాలంగా

(మిగతా 2వ పేజీలో)

ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక


# తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సీఎం గ్రీన్‌సిగ్నల్



ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా శ్రీపాద ఎల్లంపల్లి జలాశయానికి గురుత్వాకర్షణ పద్ధతిలో నీటిని తరలించే అవకాశం ఉండటం వల్ల విద్యుత్ వ్యయం తగ్గుతుందని పేర్కొంటున్నారు. దీంతో వ్యవసాయ రంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని అంచనా. అయితే ఈ ప్రాజెక్టు అమలులో ప్రధాన అడ్డంకిగా మహారాష్ట్ర అనుమతి నిలుస్తోంది. గత చర్చల్లో 148 మీటర్ల వరకు మాత్రమే ఆ రాష్ట్రం అంగీకరించినట్లు సమాచారం. అందువల్ల మధ్యమార్గంగా 150 మీటర్ల ఎత్తును ప్రతిపాదిస్తూ, పరస్పర అవగాహనకు రావాలని తెలంగాణ ప్రభుత్వం యత్నిస్తోంది. ఈ ప్రక్రియలో కేంద్ర స్థాయిలో సహకారం అవసరమని భావిస్తూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ద్వారా సమన్వయం సాధించాలని సీఎం సూచించారు. సమీక్ష అనంతరం వెంటనే కేంద్రంతో సంప్రదింపులు ప్రారంభించాలని నిర్ణయించగా, సంబంధిత మంత్రికి బాధ్యతలు అప్పగించారు. అలాగే మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని, వర్షాకాలం ప్రారంభానికి ముందే జియోటెక్నికల్ పరీక్షలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటి తరలింపులో లిఫ్ట్ విధానమా లేదా సొరంగ మార్గమా అనేది తరువాతి దశలో నిర్ణయించాలన్న అభిప్రాయం వ్యక్తమైంది. మొత్తంగా ఈ నిర్ణయం తెలంగాణలో నీటి వనరుల వినియోగంలో కీలక మలుపుగా మారే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. రైతాంగానికి నీటి భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.



## ఇక నుంచి నేను మంచివాడిగా ఉండబోను

**:: రైఫిల్ పట్టుకుని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక!**

**చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించడం లేదని విమర్శ**

**అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని వ్యాఖ్య**

**ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందన్న ట్రంప్**

ఇక నుంచి తాను మంచివాడిగా ఉండనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ, తాను రైఫిల్ పట్టుకున్నట్లు ఉన్న ఫొటోను ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఆ దేశానికి ఆయన మరోసారి హెచ్చరిక జారీ చేశారు. చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించలేకపోతోందని విమర్శించారు. అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని అన్నారు. ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందని అన్నారు. ఇక మీదట తాను అంత మంచివాడిగా ఉండనని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడం, అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంబన నెలకొన్న నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

# బెంగాల్‌లో హోరాహోరి!



రాష్ట్ర రాజకీయాలను తన ఆధీనంలో ఉంచుకున్న దీదీకి ఈసారి కఠిన పోటీ తప్పదని సర్వేలు సూచిస్తున్నాయి. మరోవైపు కమల దళం విస్తృత ప్రచారం, కేంద్ర నాయకుల సుదీర్ఘ పర్యటనలతో బలమైన ప్రత్యామ్నాయంగా నిలిచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తమిళనాడులో అయితే అధికార ద్రావిడ మున్నేట్ర కళగం కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని మెజార్టీ అంచనాలు వెల్లడించాయి. ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని నిలబెట్టుకుందని సర్వేలు చెబుతున్నాయి. అదే సమయంలో నటుడు విజయ్ నేతృత్వంలోని పార్టీ మూడో శక్తిగా ఎదుగుతుందనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది నాంది కావచ్చని భావిస్తున్నారు. కేరళలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఎన్నాళ్లుగానో అధికారంలో ఉన్న వామపక్ష కూటమి ఈసారి ఎదురుదెబ్బ తినే అవకాశాలున్నాయని సర్వేలు సూచించాయి. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని కూటమి అధికారంలోకి వచ్చే అవకాశాలు బలంగా ఉన్నాయని పేర్కొన్నాయి. ప్రజల్లో మార్పు కోరిక పెరిగిందనే సంకేతాలు ఈ అంచనాల్లో ప్రతిబింబిస్తున్నాయి. అస్సాంలో మాత్రం మరోసారి ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేశాయి. అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలు అక్కడి ఓటర్లను ప్రభావితం చేశాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పుదుచ్చేరిలో కూడా ఎన్డీయే కూటమికే మెజార్టీ అవకాశాలున్నట్లు అంచనాలు వెల్లడించాయి. పశ్చిమ బెంగాల్‌లోని కీలక స్థానాల విషయంలో కొన్ని సర్వేలు బీజేపీకి స్వల్ప ఆధిక్యం చూపగా, మరికొన్ని తృణమూల్‌కే స్పష్టమైన మెజార్టీ వస్తుందని పేర్కొనడం గమనార్హం. ఈ విభిన్న అంచనాల నేపథ్యంలో అసలు ఫలితాలపై ఆసక్తి మరింత పెరిగింది. గతంలో ఎగ్జిట్ పోల్స్ తప్పుదోవ పట్టించిన సందర్భాలు ఉన్నందున ఈసారి కూడా తుది ఫలితాలే అసలు చిత్రం వెల్లడిస్తాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు అన్ని పార్టీల్లోనూ ఉత్కంఠ వాతావరణం నెలకొంది.



## మోదీ హైదరాబాద్ సభకు ‘జనాగ్రహ సభ’గా నామకరణం

**మే 10న తెలంగాణలో పర్యటించనున్న మోదీ**

**సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగసభ**

**3 లక్షల మందిని సభకు తరలించే లక్ష్యంలో బీజేపీ శ్రేణులు**

మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. కేంద్రంలో మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని తొలిసారిగా తెలంగాణకు వస్తుండటంతో, దీనిని ఒక చారిత్రాత్మక విజయ సంకేతంగా మలిచేందుకు రాష్ట్ర బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ‘జనాగ్రహ సభ’గా రాష్ట్ర బీజేపీ నేతలు నామకరణం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, విపక్ష బీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను (ఆగ్రహాన్ని) ఓట్లుగా మలుచుకోవాలన్నది బీజేపీ ఉద్దేశ్యం. ఈ సభను రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా నిర్వహించేందుకు బీజేపీ నేతలు సన్నద్ధమవుతున్నారు. సుమారు 3 లక్షల మందిని సభకు తరలించడం ద్వారా అటు కాంగ్రెస్‌కు, ఇటు బీఆర్ఎస్‌కు తమ బలాన్ని చాటాలని భావిస్తున్నారు. మరోవైపు, కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, నేషనల్ హైవేల విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా ‘డబుల్ ఇంజిన్ సర్కార్’ ఆవశ్యకతను ప్రధాని నొక్కి చెప్పనున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో పట్టు సాధించేందుకు మోదీ పర్యటనను ఒక గొప్ప అవకాశంగా వాడుకోవాలని కమలనాథులు భావిస్తున్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అంశాన్ని ప్రస్తావించడం ద్వారా మహిళా ఓటర్లను ఆకర్షించే అవకాశం ఉంది.

## ఉద్యమకారుడైన తండ్రిని విమర్శించి కవిత మర్యాద పోగొట్టుకున్నారు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**తండ్రికి విలువ ఇవ్వని ఆమె తెలంగాణ అమ్మ ఎలా అవుతుందని ప్రశ్న**

**డబ్బులుంటే పార్టీ పెట్టడం పాన్ షాప్ పెట్టినంత సులభమైపోయిందని ఎద్దేవా**

**అన్నమీద కోపంతో తండ్రిని విమర్శించడం సరికాదని వ్యాఖ్య**

తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కవిత తన తండ్రి కేసీఆర్‌ను విమర్శించి మర్యాద పోగొట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఉద్యమకారుడని, అలాంటి వ్యక్తిని తన మొదటి సమావేశంలోనే విమర్శించడం బాధేసిందని అన్నారు. కవిత తన పార్టీ ప్రకటన సమయంలో పలుమార్లు తనను తాను అమ్మగా చెప్పుకున్నారని, కానీ తండ్రికి విలువ ఇవ్వని ఆమె తెలంగాణకు అమ్మ ఎలా అవుతారని ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, డబ్బులు ఉంటే పార్టీ పెట్టడం పాన్ షాప్ పెట్టినంత సులభమైపోయిందని వ్యాఖ్యానించారు. కవితతో “ఊదు కాలదు, పీరు లేవదు” అని తెలంగాణలోని నానుడిని పేర్కొన్నారు. అన్నమీద ఉన్న కోపాన్ని కవిత తన తండ్రి మీద చూపించడం సరికాదని అన్నారు. ఉద్యమకారుడి బిడ్డగా కవితకు గుర్తింపు ఉందని, కానీ ఆమె పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాదని అన్నారు. టీఆర్ఎస్ పేరు మీదే పార్టీ పెట్టడం హాస్యాస్పదమని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్ చిట్ రాలేదని ఆయన తెలిపారు. తనకు మంత్రి పదవి అంశంపై కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని అన్నారు. తనను మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆ పదవికి తప్పకుండా న్యాయం చేస్తానని అన్నారు.

## బీఆర్ఎస్ ఎన్నారై కమిటీలన్నీ రద్దు

**పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేసే దిశగా కేసీఆర్**

**ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారై కమిటీలన్నీ రద్దు**

**సభ్యత్వాల నమోదు తర్వాత కొత్త కమిటీల నియామకం**

బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేయాలన్న అధినేత కేసీఆర్ వ్యూహంలో భాగంగా ఇప్పుడు ఎన్నారై విభాగంలో కూడా పెను మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని బీఆర్ఎస్ ఎన్నారై కమిటీలను రద్దు చేస్తున్నట్లు పార్టీ గ్లోబల్ కో-ఆర్డినేటర్ మహేశ్ బిగాల ప్రకటించారు. పార్టీని మరింత పకడ్బందీగా, పద్ధతిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ఈ రద్దు నిర్ణయం తీసుకున్నారు. పాత కమిటీల స్థానంలో కొత్త రక్తంతో, మరింత ఉత్సాహంగా పనిచేసేలా విభాగాలను పునర్నిర్మిస్తున్నారు. త్వరలోనే విదేశాల్లో ఉన్న పార్టీ మద్దతుదారుల కోసం ‘సమగ్ర సభ్యత్వ నమోదు’ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాతే, కొత్త నిబంధనల ప్రకారం కొత్త కమిటీలను నియమిస్తారు. ఈ పరివర్తన సమయంలో ఎన్నారై సభ్యులు, మద్దతుదారులు సంయమనంతో ఉండి పార్టీ నాయకత్వానికి సహకరించాలని మహేశ్

## పదో తరగతి ఫలితాల్లో బాలికల ఆధిక్యం

తమ ఫలితాలను పరిశీలించుకోవచ్చని సూచించారు. ఫలితాలు రానున్న పదిహేను రోజుల పాటు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఫెయిలైన విద్యార్థులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని విద్యాశాఖ స్పష్టం చేసింది. జూన్ 5 నుంచి 12 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని వివరించింది. పరీక్షలకు హాజరుకావాలనుకునే విద్యార్థులు మే 14లోగా ఫీజు చెల్లించాలని, ఆలస్య రుసుముతో కూడా అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా చూసుకుంటే ములుగు జిల్లా 99.30 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు హైదరాబాద్ జిల్లా 89.23 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఫలితాలపై సందేహాలు ఉన్న విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రీకౌంటింగ్‌కు రూ.500, రీవెరిఫికేషన్‌కు ఒక్కో అంశానికి రూ.1,000 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఫలితాలు విద్యార్థుల కృషికి ప్రతిఫలంగా నిలిచాయని, భవిష్యత్తు చదువుల కోసం ఇది బలమైన పునాది అవుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

## కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ సమర శంఖం

సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనంతరం మే 9న హైదరాబాద్‌లో యువతకు ఇచ్చిన హామీల అమలుపై మరో సభ నిర్వహించనున్నారు. ఈ సమావేశాల ద్వారా ప్రభుత్వ వైఖరిని ప్రజల ముందుకు తీసుకురావాలని పార్టీ భావిస్తోంది. ఇదే తరహాలో ఏడాది పొడవునా కాంగ్రెస్ ప్రకటించిన ప్రతి డిక్లరేషన్‌కు అనుగుణంగా అదే తేదీల్లో, అదే ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించే దిశగా కసరత్తు కొనసాగుతోంది. గతంలో వరంగల్, హైదరాబాద్, చేవెళ్ల, కామారెడ్డి వంటి ప్రాంతాల్లో జరిగిన డిక్లరేషన్ సభలను గుర్తుచేస్తూ, ఆ హామీల అమలుపై ప్రజల్లో చర్చ రేకెత్తించాలనే లక్ష్యంతో ఈ వ్యూహాన్ని అమలు చేయనున్నారు. ప్రస్తుతం చిన్న స్థాయి సమావేశాలు, చర్చా కార్యక్రమాలతో ప్రారంభించి, భవిష్యత్తులో భారీ బహిరంగ సభలకు దారితీసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ కార్యక్రమాల్లో పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. డిక్లరేషన్ల ప్రకారం ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో వివరించే ప్రచార సామగ్రిని కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుంటూ కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించారు. వరంగల్ సమావేశానికి ముందు కొన్ని రోజులపాటు జిల్లాలోని వివిధ కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను వెలికి తీయాలని పార్టీ నాయకత్వం సూచించింది. ఇదిలా ఉండగా రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ ఇప్పటి నుంచే సన్నద్ధమవుతోంది. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం వంటి ప్రధాన పట్టణాలతో పాటు పలు మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో స్థానిక స్థాయిలో బలం పెంచే ప్రయత్నాలు వేగవంతం చేసింది. సభ్యత్వ నమోదు ప్రక్రియను కూడా సమాంతరంగా కొనసాగిస్తూ నాణ్యమైన సభ్యత్వంపై దృష్టి సారిస్తోంది. నియోజకవర్గాల వారీగా బాధ్యతలు కేటాయించి పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది. అలాగే ఓటరు జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలని నాయకత్వం సూచిస్తూ బూత్ స్థాయి కార్యకర్తలకు బాధ్యతలు అప్పగిస్తోంది. మొత్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ఈ పోరుబాటను ప్రారంభించినట్లు స్పష్టమవుతోంది.

## అన్న ప్రేమ వ్యవహారం.. మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

వికారాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. సొంత అన్న ప్రేమ వ్యవహారంలో తలెత్తిన వివాదం కారణంగా ఓ మహిళా కానిస్టేబుల్ ప్రాణాలు తీసుకున్నారు. తన అన్న ప్రియురాలు ఇచ్చిన పోలీసు ఫిర్యాదులో తన పేరు కూడా చేర్చడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన ధారూరులో బుధవారం ఉదయం వెలుగుచూసింది. ధారూరుకు చెందిన దేగావత్ తులసీబాయి (23) వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఆమె అన్న రాజు స్థానికంగా ఓ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తూ తోటి ఉద్యోగిని మౌనికతో ప్రేమలో పడ్డాడు. ఏడాది కాలంగా మౌనికను తన చెల్లెలు తులసీబాయి అద్దె గదిలోనే ఉంచాడు. అయితే, ఇటీవల రాజు, మౌనిక మధ్య గొడవలు జరగడంతో ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత, పాత ఫోటోలు చూపి రాజు తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఆరోపిస్తూ మౌనిక ఈ నెల 27న కుటుంబ సభ్యులతో కలిసి వికారాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను వేధిస్తున్న రాజుకు అతడి చెల్లెలు, కానిస్టేబుల్ అయిన తులసీబాయి కూడా సహకరిస్తోందని ఫిర్యాదులో పేర్కొంది. అన్న ప్రేమ వ్యవహారంలో అనవసరంగా తనపై కేసు నమోదు కావడంతో తులసీబాయి తీవ్ర ఆవేదనకు గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అద్దె గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కవితకు ‘టీఆర్ఎస్’ షాక్..

## పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!

తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవితకు తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు తుపాకుల బాలరంగం షాకిచ్చారు. కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారడంతో బాలరంగం తన పార్టీని 2023లో రిజిస్టర్ చేయించారు. ఈ నేపథ్యంలో కవిత ‘టీఆర్ఎస్’ పార్టీని రిజిస్టర్ చేయవద్దని, అలా చేస్తే తన పార్టీకి నష్టం జరుగుతుందని ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తన టీఆర్ఎస్ పార్టీని ఎన్నికల సంఘం 2023లో రిజిస్టర్ చేసినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్యాస్ సిలిండర్ గుర్తుతో పది నియోజకవర్గాల్లో పోటీ చేసినట్లు వెల్లడించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన తుపాకుల బాలరంగం ‘టీఆర్ఎస్’ సంక్షిప్త నామంతో పార్టీని స్థాపించారు. బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీని స్థాపించారు. కవిత నాలుగు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. పాతికేళ్ల క్రితం కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ సంక్షిప్త నామం వచ్చేలా ఆమె పార్టీని ప్రకటించారు.

## తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులకు రూ.1,000 కోట్ల బకాయిలు విడుదల

**2025 అక్టోబర్ వరకు ఉన్న పెండింగ్ బకాయిలు క్లియర్ చేసిన ప్రభుత్వం**

**నిధులు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ**

**భవిష్యత్తులో చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం**




తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు శుభవార్తను అందించింది. వారి బకాయిల కోసం వెయ్యి కోట్ల రూపాయలను విడుదల చేసింది. గత సంవత్సరం అక్టోబర్ వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను క్లియర్ చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులో జాప్యంపై ఇటీవల హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రూ.1000 కోట్ల నిధులను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల, జీపీఎఫ్ బకాయిలను ప్రభుత్వం పూర్తిగా క్లియర్ చేసింది. 2025 అక్టోబర్ వరకు ఉన్న అన్ని బకాయిలను ఒకేసారి విడుదల చేసింది. ఈ బకాయిల విడుదలతో పాటు భవిష్యత్తులో చెల్లింపుల ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి నెలా చేసే చెల్లింపుల పరిమితిని మరో రూ.1,000 కోట్లకు పెంచుతూ ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. దీనితో ఉద్యోగులకు సంబంధించిన క్లెయిమ్స్, బిల్లులు ఇకపై పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యే వీలుంటుంది.

# పది ఫలితాలలో మెరిసిన టీవీఆర్ ఆణిముత్యాలు

585 మార్కులతో టీవీఆర్ విద్యార్థుల విజయకేతనం


రిషికా జాస్పర్ ముప్పిడి H.NO. 2621132765 (585)


లిప్సికా కన్నా H.NO. 2621132823 (584)


పాఠకోట సాయి సాత్విక H.NO. 2621133699 (583)


అనుష్క కుమారి H.NO. 2621132769 (582)


చింతలపూడి ఐశ్వర్య H.NO. 2621133469 (580)


జవ్వాది దేవ శ్రీ హర్ష HNO.2621133841 (578)


కాలికాయ లహరి H.NO. 2621133779 (573)


నరిబోయిన సాయి అక్షర H.NO. 2621133419 (573)


మల్లాపు వర్షిణి H.NO. 2621134663 (572)


బోరుసు దుర్గ సాయి నిహారిక H.NO. 2621133475 (571)


కాంచినాథం నాగ అక్షిత H.NO. 2621134311 (571)


పుట్నాల పునీత్ సాయి రాజ్ HNO. 2621133547 (571)


అక్షయ్ కుమార్ HNO. 2621133653 (570)

## పట్టుదల, క్రమశిక్షణతోనే అత్యుత్తమ ఫలితాలు కైవసం


### టివిఆర్ సంస్థల చైర్మన్ టి కోటిరెడ్డి అభినందనలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): పట్టుదల , క్రమశిక్షణతో కృషి చేస్తే విజయం సాధించడం తథ్యమని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించి నిరూపిస్తున్నారని చైర్మన్ టి కోటిరెడ్డి అభినందనలు తెలిపారు. బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో టీవీఆర్ మోడల్ హై స్కూల్ అద్భుతమైన ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురవేసిందని యాజమాన్యం పేర్కొంది. అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్ 2025-26 విద్యా సంవత్సరం పదవ తరగతిలో 141 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 580 మార్కుల నుండి 585 మార్కుల వరకు 5గురు విద్యార్థులు, 570 మార్కుల నుండి 579 మార్కుల వరకు 8మంది విద్యార్థిని విద్యార్థులు పాఠశాల టాపర్స్ గా నిలిచారు. 550 మార్కుల నుండి 578 మార్కుల వరకు 25మంది విద్యార్థులు సాధించారు. 500 మార్కుల నుండి 555 మార్కుల వరకు 48 మంది సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. అదేవిధంగా 341 మార్కుల నుండి 449 మార్కుల వరకు 35 మంది సాధించి 100శాతం ఉత్తీర్ణత నమోదు చేశారని ప్రిన్సిపాల్ జయరాజ్ తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి అభినందనలు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, కరస్పాండెంట్ టి అరుణ కుమారి, అకాడమిక్ డైరెక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి, దీప్తి రెడ్డిలు అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన సాయి గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు

### ::: 572 మార్కులతో అగ్రస్థానం





రాజేంద్రనగర్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): పదవ తరగతి ఫలితాల్లో సాయి గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటి ముందంజలో నిలిచారు. కాటేదాన్ పద్మశాలిపురం సాయికాలని లోని సాయి గ్రామర్ హై స్కూల్ విద్యార్థిని యు. లాస్య 572 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఆయుష్ సింగ్ 558, అఖిల 549, కె. వీర్ 534, ఎం. విగ్నేష్ 531, కే. స్నేహ 530 మార్కులతో ముందంజలో ఉన్నారు. ఫలితాలు వెలువడిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. తమ పాఠశాల ప్రతి సంవత్సరము 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి మండలంలోని అగ్రస్థానంలో నిలిచామని అన్నారు.

## అనారోగ్యంతో మామిడిపల్లి మాజీ సర్పంచ్ మృతి

### ::: గ్రామంలో విషాద ఛాయలు



రాయికోడ్,ఏప్రిల్29(ప్రజాజ్వాల): సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని మామిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుదావన్ మహబూబ్ అలీ అనారోగ్యంతో బుధవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. మహబూబ్ అలీ మరణం గ్రామానికి తీరని లోటని ప్రస్తుత సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మహబూబ్ అలీ అంత్యక్రియలు గురువారం మధ్యాహ్నం స్వగ్రామం మామిడిపల్లిలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## రాయికోడ్‌లో ఎస్ఎస్సీ ఫలితాల సంబరం

### 99.55% ఉత్తీర్ణత.. శిరీష మండల టాప్

### భాను ప్రకాష్ రెండో స్థానం





రాయికోడ్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో పదవ తరగతి (ఎస్ఎస్సీ) పరీక్ష ఫలితాలు విశేషంగా నమోదయ్యాయి. మండలవ్యాప్తంగా విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ 99.55 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. మొత్తం 442 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 440 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లో సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన బాచేపల్లి శిరీష 580 మార్కులు సాధించి మండల టాప్‌గా నిలిచింది. ఆమె కృషి, పట్టుదలతో ఈ ఘన విజయాన్ని సాధించిందని ఉపాధ్యాయులు తెలిపారు.అదేవిధంగా శ్రీ వివేకానంద హై స్కూల్‌కు చెందిన బోలి గొర్ల భాను ప్రకాష్ 571 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. అతని ప్రతిభకు పాఠశాల వర్గాలు అభినందనలు తెలిపాయి.ఈ ఫలితాలపై మండల విద్యాధికారి నర్సింలు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దత్తురాణి , శ్రీ వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్, సీనియర్ జర్నలిస్ట్ విఠల్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. మండలంలో ఈ ఫలితాలు విద్యా వాతావరణానికి మరింత ఉత్తేజాన్ని తీసుకువచ్చాయి.

## రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశమైన కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రాజేంద్రనగర్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం రంగారెడ్డిజిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జీఓకు అనుగుణంగా నియమ, నిబంధనలు పాటించాలని సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో డీపీఆర్ఓ బాలేశ్వరి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె.శ్రీకాంత్



రెడ్డి, శేఖర్ ఉప్పరి, సయ్యద్ ఇక్రముల్లా హుస్సైని, అన్నవరపు శేఖర్ బాబు, మహ్మద్ సిరాజ్, గంజి ప్రదీప్ కుమార్, సిహెచ్.రాంరెడ్డి, ఏం.శ్రీనివాస్, యు.శివ కుమార్, రొయ్యల రాజు, ఎఇఇఇ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## విజయవంతంగా జనగణన 2027 శిక్షణ శిబిరం

### ::: పాలకుర్తిలో ముగిసిన ఎన్యూమరేటర్స్ సూపర్ వైజర్ల శిక్షణ

పాలకుర్తి, ఏప్రిల్29(ప్రజాజ్వాల): కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జనగణనకు సంబంధించిన ముఖ్యమైన మొదటి ఘట్టం ఎన్యూమరేటర్స్ సూపర్వైజర్స్ శిక్షణ కార్యక్రమం పిఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ పాలకుర్తిలో బుధవారం ముగిసిందని అధికారులు పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి పాలకుర్తి డిప్యూటీ తహసీల్దార్ దేవా నాయక్ ఇంచార్జి గా వ్యవహరించగా, ఈ ముగింపు సమావేశానికి మండల విద్యా శాఖాధికారి పోతుగంటి నర్సయ్య ముఖ్య అతిధిగా హాజరై శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ జనగణనలో పాల్గొనాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఆర్పీగా వై నరేందర్ వ్యవహరించారు. శిక్షణ ఇచ్చిన ఆర్పీని అందరు ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవగిరి సూర్యప్రకాష్, వెంకటనర్సయ్య, కృష్ణయ్య, రజిత, నాగజ్యోతి, పాషా, ఇమామ్ అలీ, సంపత్ గౌడ్,లలిత సూపర్ వైజర్లు ఎన్యూమరేటర్లు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ అందజేసిన మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్

దుండిగల్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): దుండిగల్ సర్కిల్ దుండిగల్ తాండ నివాసులు కోర్ర రేఖ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. విషయాన్ని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి మాజీ కౌన్సిలర్ కుర్ర శంకర్ నాయక్ తెలియజేయగా వారు వెంటనే స్పందించి ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన రూ.2,00,000/- (రెండు లక్షల విలువగల) సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాన్ని లబ్ధిదారులకు అందజేశారు. ఆపదలో ఉన్న పేద సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ ని ఉపయోగపడుతుందని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



## మత్స్య కార్మిక సంఘం అధ్యక్షునిగా పుట్టి దత్తు ముదిరాజ్

### :::ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎంపిక

రాయికోడ్ , ఏప్రిల్29(ప్రజాజ్వాల): సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ గ్రామంలో మత్స్య కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మత్స్యకారుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.ఎన్నికల అధికారి ఎం. నిర్మల, సీనియర్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పుట్టి దత్తు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పుట్టి అంజయ్య ముదిరాజ్, కార్యదర్శిగా పుట్టి పాండు ముదిరాజ్ ఎంపికయ్యారు. డైరెక్టర్లుగా పుట్టి భూమయ్య, పూజారి పెంటన్న, పూజారి శ్రీను, పుట్టి దయాకర్, పుట్టి నర్సింలు, అవుటి యాదయ్యలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం

**రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన**

**వరిలో గిరాకీ రకాల సాగుపై సూచనలు**

**కూరగాయ పంటలతో అధిక ఆదాయం సాధ్యమని వెల్లడి**

**భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగంపై దిశానిర్దేశం**

**శాస్త్రవేత్తల సూచనలతో వ్యవసాయం చేయాలి**

**మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**









కౌడిపల్లి, ఏప్రిల్29( ప్రజాజ్వాల): కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదాతలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వరిలో గిరాకీ ఉన్న రకాల సాగుపై రైతులకు సూచనలు చేశారు. అలాగే సమగ్ర ఎరువుల యాజమాన్యం, చౌడు భూముల నిర్వహణ, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, సేంద్రీయ పద్ధతుల అవలంబన ద్వారా భూసారం పెరిగి మంచి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం హారిక మాట్లాడుతూ.. వరికి ప్రత్యామ్నాయంగా టమాట, మిరప, పుచ్చకాయ, వేసవి ఆకు కూరల సాగు చేయడం ద్వారా తక్కువ సమయంలో అధిక దిగుబడితో పాటు మంచి ఆదాయం పొందవచ్చని చెప్పారు. ప్రతి పంటలో భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమగ్ర చీడపీడల నివారణ, సేంద్రియ పద్ధతుల్లో సాగు, పురుగు మందుల పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు సాగు చేపట్టి అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, వ్యవసాయ అధికారి స్వప్న, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశం, కారోబార్ ఎల్లం, రైతులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.. అధికారులకు ఆదేశాలు**

**సోలిపేట శ్రీనివాస్ రెడ్డి జోనల్ కమిషనర్**



రాజేంద్రనగర్, ఏప్రిల్29 (ప్రజాజ్వాల): రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రాజెక్ట్స్ ఆభివృద్ధి నిర్మాణ పనులను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని జీ హెచ్ యం సి రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్ జోన్ నూతన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం జోన్ పరిధిలోనీ పలు సర్కిల్లలో జరుగుతున్న వివిధ ప్రాజెక్ట్స్, అభివృద్ధి నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి రోడ్ల విస్తరణ , డ్రైనేజీ, నాలా అభివృద్ధి నిర్మాణ పనులు, తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, సమస్యలు ఎదురైన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన పక్షంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాంకేతిక సమస్యలను అధిగమించి స్థానిక ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జోన్ పరిధిలో అభివృద్ధి పనులను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇంజినీరింగ్ విభాగం ఎస్ ఈ నరేందర్ గౌడ్, ప్రాజెక్ట్స్ ఎస్ ఈ మోహన్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ జోనల్ సిటీ ప్లానర్ శ్రీనివాసరావు, ఈ ఈ, డి ఈ లు, ఏ ఈ లు, ఏ సీ పీ లు ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

**మాజీ ఎమ్మెల్యే, కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీశైలం గౌడ్**

**ఫ్లెమింగ్ కంపెనీ కార్మికుల ఐఎన్టియుసి జెండా ఆవిష్కరణ**

**హాజరైన మాజీ ఎమ్మెల్యే, కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీశైలం గౌడ్**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కార్మిక సంఘం అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. బుధవారం గుమ్మడిదల మండలంలోని ఫ్లెమింగ్ లేబరేటరీస్ లిమిటెడ్ కంపెనీ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన ఐఎన్టీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే వారికి శ్రమకు తగిన వేతనం అందించే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా, నూతన వేతన సవరణ కొరకు కంపెనీ యజమాన్యంతో మాట్లాడతానని అదే విధంగా కంపెనీ కార్మికులకు రావలసిన బోనస్ ఇతర బకాయిలను కంపెనీ యజమాన్యంతో మాట్లాడి ఇప్పిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తాను అండగా ఉంటానని కార్మికులకు భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కంపెనీ యజమాన్యంతో సైతం మాట్లాడి కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా వారు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కంపెనీ యాజమాన్యానికి కొరారు. ఈ కార్యక్రమంలో ఫ్లెమింగ్ లేబరేటరీస్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ ఎస్వి సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోశాధికారి లక్ష్మణ్, మరియు మైసయ్య, వెంకన్న, రాము, నరసయ్య మరియు సంఘం సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

# గజం శ్రీనివాస్ నేతని సన్మానించిన టీఆర్పి నాయకులు

మేడ్చల్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశం మేరకు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బంగారపు నర్సయ్య గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు చక్రపాణి గౌడ్ సూచన మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షులుగా గజం శ్రీనివాస్ నేతని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గం సమావేశమై సన్మానించుకొని, పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీలకు జరుగుతున్న అనేక రకాల అన్యాయాలను ప్రస్తావిస్తూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో పోటీచేసి బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచాలని శీనివాస్ నాయకత్వంలో కార్యవర్గం మొత్తం ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ గ్లోబల్ ఇంచార్జ్ లింగాల గంగాధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు పటేల్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వెలుముల నాగదేవి, చల్ల సాయికుమార్ కార్మిక శాఖ అధ్యక్షులు, కార్మిక శాఖ కార్యదర్శి శివకృష్ణ, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, కొటారి శ్రీనివాస్, నిజాంపేట్ నాయకులు నరసింహ యాదవ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.







## పది ఫలితాలలో ప్రగతి విద్యా నిలయం విజయకేతనం

**578మార్కులతో పాలకుర్తి మండలంలోనే మొదటి స్థానం**

**100శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రగతి విద్యార్థుల ఘనత**

**అభినందనలు తెలిపిన ప్రిన్సిపాల్ వి వెంకటేశ్వరరావు**

జనగామ జిల్లా, ఏప్రిల్29( ప్రజాజ్వాల) జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయం పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతతో పాటు 578 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు అభినందించారు. తమ పాఠశాల నుంచి మొత్తం 17మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించగా, పాఠశాల 100శాతం ఉత్తీర్ణతను నమోదు చేసిందని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల్లో పుట్ట జదేష్ 578/600 మార్కులు సాధించి మండలంలో మొదటి ర్యాంక్ కాగా 562/600 మార్కులు సాధించిన బానోతు లాలు ద్వితియ స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాలయం ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు విద్యార్థులను ప్రశంసించి వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడిన లైన్మెన్ నాగబాబు

కుత్బుల్లాపూర్,ఏప్రిల్29 (ప్రజాజ్వాల): జీడిమెట్ల డివిజన్ విద్యుత్ కార్యాలయం పరిధి డి పోచంపల్లి సెక్షన్ లో మరో విద్యుత్ షాక్ ప్రమాదం జరిగింది. ట్రాన్స్ఫార్మర్ పైన మరమ్మత్తు పనులు చేపడుతుండగా విద్యుత్ షాక్ కు గురైన లైన్మెన్ నాగబాబు తీవ్రంగా గాయపడ్డాడు. ట్రాన్స్ ఫార్మర్ పైనే మంటలు అంటుకొని శరీరం కాలడంతో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు లైన్మెన్. పది రోజుల వ్యవధిలో రెండు సంఘటనలు భయాందోళనలు రేపుతున్నాయి. ఈ నెల 20న ఇదే తరహాలో బహదూర్ పల్లి లో ట్రాన్స్ఫార్మర్ పై విద్యుత్ షాక్కు గురై శ్రీనివాసరావు అనే లైన్మెన్ తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించగా తాజాగా మరో సంఘటన జరగడంతో ఆందోళన చెందుతున్నారు విద్యుత్ శాఖలో సిబ్బంది కార్మికులు. అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్నారు సిబ్బంది.



**హైదరాబాద్‌లో మేడ్చల్ జిల్లా డిసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కుమారుడి వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి.**


**- హైదరాబాద్, ఏప్రిల్29(ప్రజాజ్వాల)**

## పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**::: ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా 91% ఉత్తీర్ణత**

షాద్‌నగర్, ఏప్రిల్ 29(ప్రజాజ్వాల): పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో షాద్‌నగర్ పట్టణం మరియు ఫరూఖ్‌నగర్ మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఉత్తమ ఫలితాలు సాధించడం గమనార్హం. ఈ సందర్భంగా ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ.. మొత్తం 91 శాతం ఉత్తీర్ణత సాధించడం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని తెలిపారు. ముఖ్యంగా పలువురు విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించడం విశేషమని అన్నారు. ప్రధాన ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో సాయి కుమార్ (జెడ్‌పీహెచ్ఎస్ కుంట) -- 556/600 చిన్మయి (జెడ్‌పీహెచ్ఎస్ బాలికలు) -- 552/600, అహ్మదీ ఖాతూన్ (జెడ్‌పీహెచ్ఎస్ కుంట) -- 544/600, దీపిక (మొగిలిగిద్ద జెడ్‌పీహెచ్ఎస్) -- 541/600, సాయి ప్రియా (మధురాపూర్ జెడ్‌పీహెచ్ఎస్) -- 540/600 శ్రీహిత (చించోడు జెడ్‌పీహెచ్ఎస్) -- 533/600, సాయి ప్రణతి (జెడ్‌పీహెచ్ఎస్ కుంట) -- 532/600, ఫలక్ (జెడ్‌పీ ఉర్దూ మీడియం) -- 532/600, సరోజ (కేజీబీవీ) -- 520/600, కేజీబీవీ మొగిలిగిద్ద -- 516/600, అంకిత -- 508/600, భూమిక -- 506/600, వర్షిత (వెల్జర్ల జెడ్‌పీహెచ్ఎస్) -- 500/600, ఇంకా పలువురు విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు సమానంగా పోటీ పడుతూ విజయాలు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మాజీ జెడ్పీటీసీ పంది వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ.. 556కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, ఈ విజయానికి కారణమైన ఎంఈఓ మనోహర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే పట్టుదలతో భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.






రుద్రాక్ష్ కుమార్ గుప్తా , 560/600 | కె వైష్ణవి , 563/600 | ఏ హేప్సిబా , 565/600 | రాజ్ నందిని, 574/600

# పది ఫలితాల్లో చైతన్య విద్యానికేతన్ విజయ దుందుభి

**అత్యుత్తమ ఫలితాలతో జగద్గిరిగుట్టలో ర్యాంకుల ప్రభంజనం**

**చైర్మన్ శివరాత్రి యాదగిరి అభినందనలు శుభాకాంక్షలు**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): 2025-26 సంవత్సరానికి గాను జరిగిన పదవ తరగతి పరీక్షల ఫలితాలను బుధవారం వెలువడిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్‌లోని మగ్దూంనగర్ భగత్ సింగ్ మార్గ్‌లోని చైతన్య విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించి విజయదుందుభి మోగించారని పాఠశాల చైర్మన్ శివరాత్రి యాదగిరి పేర్కొన్నారు. ఈ ఫలితాలలో అత్యధికంగా తమ పాఠశాల నుంచి రాజనందిని 574/600 మార్కులతో మొదటి ర్యాంకులో నిలిచిందని, హెప్సిబా 565/600, కె.వైష్ణవి 563/600, రుద్రాక్ష్ కుమార్ గుప్తా 560/600, కె.డిస్నిక 556/600, టి.దీప్తి 554/600 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారని అభినందనలు ప్రశంసించారు. 23 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్టను పెంచారని, పాఠశాల ఛైర్మన్, ట్రస్టీ, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి విద్యార్థులకు అభినందనలు తెలియజేసి ఆశీర్వదించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల పర్యవేక్షణే ఈ విజయానికి కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, ప్రాంతానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరాత్రి సాయితేజ, డైరెక్టర్లు శివరాత్రి మంగాదేవి, శివరాత్రి నిఖిల్, ఇంచార్జి ముత్యాల గీత, ఉపాధ్యాయులు సుధ, రాణి, రామకృష్ణ, రామ్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యం

**మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**బండారి రమేష్ ఆధ్వర్యంలో బసవేశ్వర్ కు ఘన సన్మానం**




షాద్‌నగర్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన అగ్గనూర్ బసవేశ్వర్‌కు బసవ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం షాద్‌నగర్‌లోని వాసవి చిట్ ఫండ్ కార్యాలయంలో సన్మానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త బండారి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమాజ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే బండారి రమేష్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ సేవలను ప్రశంసిస్తూ, ఆయన నాయకత్వంలో షాద్‌నగర్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బసవ సంక్షేమ సమితి అధ్యక్షుడు కల్వ మల్లికార్జునప్ప ఆధ్వర్యంలో అగ్గనూర్ బసవేశ్వర్‌కు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బసవ కృప రజోత్సవ ప్రత్యేక సంచికను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌కు ప్రముఖ వ్యాపారవేత్త బండారి రమేష్ చేతుల మీదుగా అందజేశారు. బండారి రమేష్ మాట్లాడుతూ, సమాజంలో బసవ తత్వాలను విస్తృతంగా ప్రచారం చేయడం అత్యంత అవసరమని, అలాంటి కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ మద్దతు ఇస్తానని తెలిపారు. అలాగే, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ చైర్మన్ ముందుండి పని చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, తనపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలియజేసి, ప్రజల ఆశలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బసవ సంక్షేమ సమితి సభ్యులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పది ఫలితాలలో స్వామి వివేకానంద్ హైస్కూల్ ప్రభంజనం

**100శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులు**

**అభినందించిన కరస్పాండెంట్ కొండేటి నర్సిరెడ్డి హర్షం**



ఈ . కార్తీక్ 551/600 | టి. చేతన్ 540/600 | యం. జశ్వంత్ 532/600 | బి. హర్ష 529/600







పి. తేజశ్విని 527/600 | ప్రియదర్శిని 515/600 | జి. విశ్వశ్రీ 514/600 | కె . వైశాలి 512/600 | కె. వినితశ్రీ 503/600

కుత్బుల్లాపూర్, ఏప్రిల్29(ప్రజాజ్వాల): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలో గల స్వామీ వివేకానంద హై స్కూల్ విద్యార్థులు మరోమారు 2025-26 విద్యాసంవత్సరం పదవ తరగతి పరీక్షల ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రభంజనం చేశారని కరస్పాండెంట్ కొండేటి నర్సిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ టాపర్ గా ఈ కార్తీక్ 551 మార్కులు సాధించగా, టి చేతన్540,యం జశ్వంత్ 532, బి హర్ష529, పి తేజస్విని 527, ప్రియదర్శిని 515, జి విశ్వశ్రీ 514, కె వైశాలి 512, కె వినిత శ్రీ 503 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని, అదేవిధంగా 29మందికి గాను 29మంది 100శాతం ఉత్తీర్ణులుగా పాఠశాల ప్రతిష్టను మరోసారి నిలబెట్టారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలతో విజయదుందుభి మోగించిన విద్యార్థులకు వారి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రేయోభిలాషులకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు అని కరస్పాండెంట్ నర్సిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. పట్టుదల, క్రమశిక్షణలతో కృషి చేస్తే ఎల్లప్పుడూ విజయ శిఖరాలను అందిపుచ్చుకోవచ్చని తమ పాఠశాల విద్యార్థులు సాధించిన ఫలితాలు నిదర్శనంగా నిలుస్తాయని హర్షం వ్యక్తం చేస్తూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




# 10లో అశోక్ మెమోరియల్ చాణక్య హై స్కూల్ విజయకేతనం

**100శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులు**

**ప్రత్యేక అభినందనలతో ఆశీర్వదించిన కరస్పాండెంట్ వనజ అశోక్**

జగద్గిరిగుట్ట, ఏప్రిల్29(ప్రజాజ్వాల): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ నందు గల అశోక్ మెమోరియల్ చాణక్య హై స్కూల్ విద్యార్థులు మరోసారి 2025-26 విద్యాసంవత్సరం పదవ తరగతి పరీక్షల ఫలితాలలో విజయకేతనం ఎగురవేసి తమ ఉత్తమ ప్రతిభను కనబరిచారని స్కూల్ కరస్పాండెంట్ వనజ అశోక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్కూల్ టాపర్ గా పెండెం రిక్విత 565 మార్కులు సాధించిందని, కొమ్మెర శరణ్య 559, తెలుగు షెబా557, పుల్లారెడ్డి హర్షిత551, మనిదీప వెన్నెల 548 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని, అదేవిధంగా 100శాతం ఉత్తీర్ణులుగా పాఠశాల ప్రతిష్టను మరోసారి నిలబెట్టారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలతో విజయదుందుభి మోగించిన విద్యార్థులకు వారికి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రేయోభిలాషులకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు అని వనజ అశోక్ సంతోషం వ్యక్తం చేశారు.



# విజయవంతంగా జనగణన 2027 శిక్షణ శిబిరం

**::: పాలకుర్తిలో ముగిసిన ఎన్యూమరేటర్స్ సూపర్ వైజర్ల శిక్షణ**

పాలకుర్తి, ఏప్రిల్29(ప్రజాజ్వాల): కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జనగణనకు సంబంధించిన ముఖ్యమైన మొదటి ఘట్టం ఎన్యూమరేటర్స్ సూపర్వైజర్స్ శిక్షణ కార్యక్రమం పిఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ పాలకుర్తిలో బుధవారం ముగిసిందని అధికారులు పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి పాలకుర్తి డిప్యూటీ తహసీల్దార్ దేవా నాయక్ ఇంచార్జి గా వ్యవహరించగా, ఈ ముగింపు సమావేశానికి మండల విద్యా శాఖాధికారి పోతుగంటి నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ జనగణనలో పాల్గొనాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఆర్పీగా వై నరేందర్ వ్యవహరించారు. శిక్షణ ఇచ్చిన ఆర్పీని అందరు ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవగిరి సూర్యప్రకాష్, వెంకటనర్సయ్య, కృష్ణయ్య, రజిత, నాగజ్యోతి, పాషా, ఇమామ్ అలీ, సంపత్ గౌడ్,లలిత సూపర్ వైజర్లు ఎన్యూమరేటర్లు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






బి.నిఖిత, | సీహెచ్ అఖిల | పూర్ణిమ

# పదిలో సత్తా చాటిన పాలకుర్తి కెజిబివి విద్యార్థులు

**100శాతం ఉత్తీర్ణత ఉత్తమ ఫలితాలతో ప్రభంజనం**

**అభినందించిన కెజిబివి ప్రత్యేక అధికారి నవీన హర్షం**

పాలకుర్తి, ఏప్రిల్29(ప్రజాజ్వాల): ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా 2025-26 విద్యాసంవత్సరం పదవ తరగతికి సంబంధించి బుధవారం వెలువడిన ఫలితాలలో పాలకుర్తి కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారని కెజిబివి ప్రత్యేక అధికారి నవీన పేర్కొన్నారు. మొత్తం 34 మంది పరీక్షలు రాసి 100శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 551 మార్కులు సాధించిన కె పూర్ణిమా, 525 మార్కులతో సిహెచ్ అఖిల, 524 మార్కులతో బి నిఖిత టాపర్లుగా నిలిచారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ వారి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు.





యెన్నకూస నవ్య | ఆకులపెల్లి అఖిల | గుగులోతు వైశాలి

# పదవ తరగతిలో ప్రతిభ చాటిన పాలకుర్తి గురుకుల విద్యార్థులు

**100శాతం ఉత్తీర్ణత ఉత్తమ ఫలితాలతో విజయకేతనం**

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ స్వరూప**

పాలకుర్తి, ఏప్రిల్29(ప్రజాజ్వాల): ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా 2025-26 విద్యాసంవత్సరం పదవ తరగతికి సంబంధించి బుధవారం వెలువడిన ఫలితాలలో పాలకుర్తిలో ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారని ప్రిన్సిపల్ స్వరూప పేర్కొన్నారు. మొత్తం 78 మంది పరీక్షలకు హాజరై 78 మంది నూటికి 100శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 540 మార్కులు సాధించిన యెన్నకూస నవ్య, 530 మార్కులతో ఆకులపెల్లి అఖిల, 527 మార్కులతో గుగులోతు వైశాలిలు టాపర్లుగా నిలిచారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులైన వారందరిని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ వారి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలని ప్రిన్సిపాల్ స్వరూప పేర్కొన్నారు.

# బంగారం కురిపించే బొగ్గు షేరు.. ఈ ప్రభుత్వ స్టాక్ మీ దగ్గర ఉంటే రూ.లక్షల్లో లాభం?



బొగ్గు మసి కావచ్చు.. కానీ దాని వెలుగే దేశానికి వెలుగు. ప్రపంచమంతా పునరుత్పాదక (క్లీన్ ఎనర్జీ) విద్యుత్ గురించి మాట్లాడుతున్నా, మన దేశంలో మాత్రం ఇప్పటికీ కరెంటు ఉత్పత్తికి బొగ్గే ప్రధాన ఆధారం. ప్రపంచంలోనే అత్యల్ప తలసరి విద్యుత్ వినియోగం ఉన్న దేశాల్లో ఒకటిగా ఉన్న భారత్‌లో, రాబోయే పదేళ్లలో కరెంటు డిమాండ్ భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈ పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చాలంటే బొగ్గు అవసరం చాలా ఉంటుంది. ఈ నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తిలో రారాజుగా ఉన్న 'కోల్ ఇండియా' భవిష్యత్తు, ఆ కంపెనీ షేరు పరిస్థితి ఎలా ఉండబోతోందో విశ్లేషిద్దాం. దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం బొగ్గులో 80 శాతానికి పైగా ఈ కంపెనీయే ఉత్పత్తి చేస్తుంది. తద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థగా రికార్డు సృష్టించింది. ప్రభుత్వం చేతిలో ఉండటం, బొగ్గు బ్లాకులకు సులభంగా లైసెన్సులు లభించడమే ఈ కంపెనీ విజయ రహస్యం. ప్రస్తుతం దేశంలోని పవర్, స్టీల్, సిమెంట్, ఎరువుల రంగాలకు బొగ్గును సరఫరా చేసే ప్రధాన సంస్థ ఇదే కావడం విశేషం. కోల్ ఇండియా, బొగ్గు, షేరు, స్టాక్ మార్కెట్, షేర్ మార్కెట్ అయితే, కోల్ ఇండియాకు భవిష్యత్తులో సవాళ్లు కూడా లేకపోలేదు. ప్రస్తుతం దేశం వేగంగా క్లీన్ ఎనర్జీ (సౌర, పవన విద్యుత్) వైపు అడుగులు వేస్తోంది. నిర్దేశించిన గడువు కంటే ఐదేళ్ల ముందే దేశంలో 50 శాతం శిలాజేతర (చీశీఅ-టశీంంఱశ్రీ టబవశ్రీ) విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడం ఒక గొప్ప మైలురాయి. ఇలా పర్యావరణహిత విద్యుత్ వినియోగం, ఇంధన నిల్వ సాంకేతికతలు పెరిగితే.. దీర్ఘకాలంలో బొగ్గుకు డిమాండ్ తగ్గుతుందనే ఆందోళనలు లేకపోలేదు. ఇండియా, బొగ్గు, షేరు, స్టాక్ మార్కెట్, షేర్ మార్కెట్ ప్రభుత్వ విధానాలు, లక్ష్యాలను చేరుకోవడం కూడా కోల్ ఇండియాకు మరో సవాలు. 2027 నాటికి 1.3 బిలియన్ టన్నులు, 2030 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రైవేట్ భాగస్వామ్యాన్ని కూడా ఆహ్వానిస్తూ కమర్షియల్ మైనింగ్ వేలం నిర్వహిస్తున్నారు. దీనికి తోడు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి 2070 నాటికి 'నెట్-జీరో' ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవాలని భారత్ కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగా విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గు వాటాను 2030 నాటికి 55 శాతానికి తగ్గించాలని భావిస్తున్నారు.

**కోల్ ఇండియా, బొగ్గు, షేరు, స్టాక్ మార్కెట్, షేర్ మార్కెట్**

ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కోల్ ఇండియా కూడా పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తోంది. కరెంటు రంగంలో బొగ్గుకు స్థిరమైన డిమాండ్ ఉండేలా విద్యుత్ సంస్థలతో దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకుంది. ఏటా 629 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేసేలా అగ్రిమెంట్ చేసుకోవడం ద్వారా తమ వ్యాపారానికి ఎటువంటి ఢోకా లేకుండా చూసుకుంది. అలాగే బొగ్గులో బూడిద శాతాన్ని తగ్గించి, నాణ్యతను పెంచేందుకు 8 అత్యాధునిక వాషరీలను కూడా ఏర్పాటు చేస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇప్పటికే 209.08 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా సాధించింది. అయితే, కోల్ ఇండియా షేరు ధర సమీప భవిష్యత్తులో రూ. 600 మార్కును చేరుకుంటుందా అన్నది ఇప్పుడు మార్కెట్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఈరోజు ఏప్రిల్ 29న ఈ షేరు ధర 3 శాతం దాకా పెరిగి రూ.480 వద్ద ఉంది. అంటే ఇంకా ఈ షేరు రూ.600 చేరాలంటే రూ.120 ర్యాలీ చేయాలి. 2035 నాటికి 1.23 బిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించాలన్నది కంపెనీ లక్ష్యం. రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి కుస్ముండా, ఖాడియా ప్రాంతాల్లో కొత్త రైల్వే లైన్లను అభివృద్ధి చేస్తోంది. దీనివల్ల కరెంటు ప్లాంట్లకు బొగ్గు సరఫరా వేగవంతం అవుతుంది.

# స్మోకర్స్‌కి పిడుగు లాంటి వార్త... భారీగా పెరగనున్న సిగరెట్ ధరలు




పొగ తాగేవారికి అలర్ట్. సిగరెట్ల ధరలు మళ్లీ పెరగబోతున్నాయి. దీంతో సిగరెట్ కంపెనీ షేర్లు కూడా వేగంగా పెరగడం కనిపించింది. వినియోగదారులపై దీని ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడు అందరి దృష్టి ఉంది. సిగరెట్ ధరలు పెరుగుదల, ఐటీసీ షేర్ ధర పెరుగుదల, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేరు పెరుగుదల, పొగాకు ధరల పెంపు 2026, గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ధర, మార్ల్‌బరో సిగరెట్ ధర సిగరెట్ ధరలు మళ్లీ పెరగబోతున్నాయి. కొన్ని బ్రాండ్ల సిగరెట్లు మరింత ఖరీదవుతాయని అంచనా ఉంది. స్టాక్ మార్కెట్‌లో సిగరెట్ కంపెనీల షేర్లు ఈ వార్తతో బలంగా పెరిగాయి. ఏప్రిల్ 29న ఐటీసీ లిమిటెడ్ షేరు సుమారు 4 శాతం పెరిగింది. గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ షేరు సుమారు 6.5 శాతం వరకు పెరిగింది. కొత్త ధర పెంపు ఆశలే దీనికి కారణం. మే 2026లో సిగరెట్ ధరలు మరోసారి సుమారు 17 శాతం పెరగొచ్చని అంచనా ఉంది. ఎన్‌డీటీవీ ప్రాఫిట్ చెప్పిన సమాచారం ప్రకారం, డిస్ట్రిబ్యూటర్ సంభాషణల ఆధారంగా ఈ అంచనాలు వచ్చాయి. సిగరెట్ ధరలు పెరుగుదల, ఐటీసీ షేర్ ధర పెరుగుదల, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేరు పెరుగుదల, పొగాకు ధరల పెంపు 2026, గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ధర, మార్ల్‌బరో సిగరెట్ ధర ఈ పెంపు అమలైతే ఈ ఏడాది మొదట్లో ఎక్సైజ్ డ్యూటీ పెరిగిన తర్వాత ఇది మరో పెద్ద మార్పు అవుతుంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 1న ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీని 30 నుంచి 40 శాతం వరకు పెంచింది. ఆ తర్వాత కంపెనీలు అన్ని రకాల సిగరెట్ల ధరలు పెంచాయి. ప్రీమియం సిగరెట్లపై ఎక్కువ పెంపు జరిగింది. ధర పెంపు తర్వాత ఏప్రిల్‌లో సిగరెట్ అమ్మకాలు తగ్గినట్లు సమాచారం. మార్కెట్‌లో డిమాండ్ కొంత తగ్గింది. సిగరెట్ ధరలు పెరుగుదల, ఐటీసీ షేర్ ధర పెరుగుదల, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేరు పెరుగుదల, పొగాకు ధరల పెంపు 2026, గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ధర, మార్ల్‌బరో సిగరెట్ ధర సిగరెట్ ధరలు పెరుగుదల, ఐటీసీ షేర్ ధర పెరుగుదల, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేరు పెరుగుదల, పొగాకు ధరల పెంపు 2026, గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ధర, మార్ల్‌బరో సిగరెట్ ధర సిగరెట్ ధరలు పెరుగుదల, ఐటీసీ షేర్ ధర పెరుగుదల, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేరు పెరుగుదల, పొగాకు ధరల పెంపు 2026, గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ధర, మార్ల్‌బరో సిగరెట్ ధర మహారాష్ట్రలో డీలర్ చెక్స్ ప్రకారం ఏప్రిల్‌లో మొత్తం సిగరెట్ వాల్యూమ్స్ సుమారు 20 శాతం తగ్గినట్లు అంచనా. ప్రీమియం కింగ్ సైజ్ సెగ్మెంట్‌లో తగ్గుదల ఎక్కువగా కనిపించింది. ఐటీసీ లిమిటెడ్, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ ఆదాయంలో 30 శాతం కంటే ఎక్కువ భాగం ఈ కింగ్ సైజ్ సిగరెట్ల నుంచే వస్తుంది. అందుకే ఈ సెగ్మెంట్ డిమాండ్ చాలా కీలకం. ధర పెంపు వార్తలతో ఏప్రిల్ 29న సిగరెట్ కంపెనీ షేర్లు బలంగా పెరిగాయి. ఐటీసీ షేరు 4 శాతం వరకు పెరిగింది. గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేరు 6.5 శాతం వరకు పెరిగింది. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ సూచీ కూడా పైకి వెళ్లింది. గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేరు పెరుగుదల, పొగాకు ధరల పెంపు 2026, గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ధర, మార్ల్‌బరో సిగరెట్ ధర మళ్లీ ధరలు పెరిగితే మే నెల నుంచి సిగరెట్ తాగే వారికి ఎక్కువ ఖర్చు అవుతుంది. ప్రీమియం బ్రాండ్లు ఇంకా ఖరీదవుతాయి. కొంత మంది తక్కువ ధర బ్రాండ్లకు మారొచ్చు, కొంత మంది వినియోగం తగ్గించొచ్చు. ధరల పెంపు, పన్నుల భారం కలిసినప్పుడు సాధారణ వినియోగదారుడిపై నేరుగా ప్రభావం పడుతుంది. కంపెనీలు లాభాలు కాపాడుకోవాలని చూస్తున్నా, వినియోగదారుల ఖర్చు పెరగడం మాత్రం తప్పదు. ఇది మార్కెట్, జీవనశైలి రెండింటిపైనా ప్రభావం చూపే మార్పుగా మారుతోంది. పొగాకు ధరల పెంపు 2026, గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ధర, మార్ల్‌బరో సిగరెట్ ధర

# వాహనదారులకు గుడ్ న్యూస్.. 100 పెట్రోల్‌తో ఇంధన ఖర్చు తగ్గే ఛాన్స్




పెట్రోల్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, సరసమైన ధరలకు ఇంధనాన్ని అందించే దిశగా ఒక కీలక చర్యగా, భారత ప్రభుత్వం అధిక ఇథనాల్ కలిగిన ఇంధనాన్ని వ్యవస్థలోకి ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతోంది. విదేశీ ముడి చమురుపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు నిశ్చయించుకుంది. ప్రజలు వీలైనంత త్వరగా ఇథనాల్ కలిపిన పెట్రోల్‌కు మారాలని ప్రభుత్వం కోరుకుంటోంది. దీనివల్ల పెట్రోల్ వినియోగం తగ్గుతుంది. భారతదేశం ఇకపై రష్యా, యునైటెడ్ స్టేట్స్ లేదా గల్ఫ్ దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఇథనాల్‌ను దేశీయంగా ఉత్పత్తి చేయవచ్చు, అందువల్ల ఇది మరింత తెలివైన ఎంపిక అవుతుంది. ఈ దిశగా ఒక అడుగు వేస్తూ, ప్రభుత్వం జు100 పెట్రోల్ కోసం ఒక ముసాయిదా నోటిఫికేషన్‌ను జారీ చేసింది. పెట్రోల్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, సరసమైన ధరలకు ఇంధనాన్ని అందించే దిశగా ఒక కీలక చర్యగా, భారత ప్రభుత్వం అధిక ఇథనాల్ కలిగిన ఇంధనాన్ని వ్యవస్థలోకి ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతోంది. రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ, కేంద్ర మోటారు వాహన నిబంధనలను సవరిస్తూ.. జు85, జు100 వంటి ఇంధనాలను చేర్చాలని ప్రతిపాదిస్తూ ఒక ముసాయిదా నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అధిక ఇథనాల్ మిశ్రమాలతో నడిచే వాహనాలకు ఇప్పుడు మార్గం సుగమం చేస్తున్న భారతదేశపు ప్రస్తుత జు20 కార్యక్రమం నుండి ఇది ఒక ముందడుగుగా పరిగణించబడుతోంది. 100 రెండూ వేర్వేరు పరిమాణాల్లో పెట్రోల్ కలిగిన ఇథనాల్ ఆధారిత ఇంధనాలు. జు85లో 85% ఇథనాల్ మరియు 15% పెట్రోల్ ఉంటాయి, అయితే జు100 అనేది పెట్రోల్ కల్తీ ఏమాత్రం లేని పూర్తిగా స్వచ్ఛమైన ఇథనాల్ ఆధారిత ఇంధనం. ఇథనాల్ అనేది చెరకు, మొక్కజొన్న, నూకలు మరియు వ్యవసాయ వ్యర్థాల నుండి ఉత్పత్తి అయ్యే ఒక పునరుత్పాదక జీవ ఇంధనం. దీని ధర పెట్రోల్ కంటే తక్కువ, మరియు భారతదేశంలో దీని ధర లీటరుకు సుమారు 60 నుండి 70 రూపాయల వరకు ఉంటుందని అంచనా.

**నిబంధనలలో ఏమి మార్పు రాబోతోంది?**

ఈ ప్రభుత్వ ప్రతిపాదనలో అనేక ప్రధాన మార్పులు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న జు10 మరియు జు20 ప్రమాణాలను నవీకరించడంతో పాటు, జు85 మరియు జు100లను అధికారికంగా నిబంధనలలో చేర్చనున్నారు. అంతేకాకుండా, బయోడీజిల్ పరిధిని దీ10 నుండి దీ100కు విస్తరించడం, ఉద్గార పరీక్షా ప్రమాణాలలో మార్పులు చేయడం, మరియు కొన్ని వాహనాల బరువు పరిమితిని 3000 కేజీల నుండి 3500 కేజీలకు పెంచడం వంటివి జరగనున్నాయి. హైడ్రోజన్ ఇంధన వర్గాన్ని కూడా "హైడ్రోజన్ ం జచీ" నుండి "హైడ్రోజన్ ం జచీ+"గా మార్చనున్నారు.

**ఈ నిర్ణయం తక్షణమే అమలు చేయబడదు**

ఈ చర్య ప్రస్తుతం కేవలం ఒక నియంత్రణ సన్నాహక చర్య మాత్రమే, తక్షణ మార్పు కాదు. ఈ ముసాయిదాపై 30 రోజుల్లోగా ప్రజలు, పరిశ్రమల అభిప్రాయాలను ప్రభుత్వం కోరింది, ఆ తర్వాత తుది నిర్ణయం తీసుకోబడుతుంది. నివేదికల ప్రకారం, ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాలు మరియు మౌలిక సదుపాయాల కోసం దేశం యొక్క సంసిద్ధతను అర్థం చేసుకోవడానికి ఆటోమొబైల్ కంపెనీలు మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో చర్చలు జరుగుతున్నాయి.

**భారతదేశానికి ఈ చర్య ఎందుకు ముఖ్యమైనది?**

భారతదేశం తన ముడి చమురు అవసరాలలో అధిక భాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. అందువల్ల, దిగుమతులను తగ్గించే వ్యూహంలో ఇథనాల్ మిశ్రమాన్ని ప్రోత్సహించడం ఒక ప్రత్యక్ష భాగం. 2025 నాటికి పెట్రోల్‌లో 20% ఇథనాల్ మిశ్రమం, లేదా జు20 అనే లక్ష్యాన్ని భారతదేశం ఇప్పటికే సాధించింది. ఇప్పుడు, జు85 మరియు జు100 దిశగా పయనించడం, జీవ ఇంధనాలను తదుపరి స్థాయికి తీసుకెళ్లాలనే ప్రభుత్వ ఆకాంక్షను తెలియజేస్తుంది. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు, సరఫరాకు సంబంధించిన ప్రమాదాలు కొనసాగుతున్న తరుణంలో ఈ చర్య మరింత ముఖ్యమైనది. ఇథనాల్ వాడకం పెరిగితే, భారతదేశానికి చౌకైన ఇంధనం లభించడమే కాకుండా, దాని ఇంధన భద్రత కూడా బలపడుతుంది.

# ఫ్లిప్‌కార్ట్ వాడే వారికి సూపర్ గుడ్ న్యూస్.. ఇక ఆ తిప్పలు ఉండవు!

ఫ్లిప్‌కార్ట్ వాడే వారికి సూపర్ గుడ్ న్యూస్. కొత్త సేవలు అందుబాటులోకి వచ్చాయి. పూర్తి వివరాలు ఇప్పుడే తెలుసుకోండి. సాంకేతికత మనిషి జీవితాన్ని ఎంత సులభతరం చేస్తుందో, భద్రత కూడా అంతే ముఖ్యం. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు పేమెంట్ సమయంలో ఓటీపీ కోసం ఎదురుచూడటం అందరికీ అనుభవమే. ఒక్కోసారి ఆ మెసేజ్ రాక చెల్లింపులు మధ్యలోనే ఆగిపోతుంటాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ సంచలన నిర్ణయం తీసుకుంది. యాక్సిస్ బ్యాంక్, పేయూ సంస్థల భాగస్వామ్యంతో బయోమెట్రిక్ ఆధారిత పేమెంట్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై వస్తువులు కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు చెల్లించడానికి పాత పద్ధతికి స్వస్తి పలకవచ్చు. మొబైల్‌కు వచ్చే ఆరు అంకెల పాస్‌వర్డ్ కోసం నిరీక్షించే అవసరం లేకుండా మీ ముఖ కవళికలు లేదా వేలిముద్రతో లావాదేవీ పూర్తి చేయవచ్చు. ఫేస్ ఐడీ , ఫింగర్ ప్రింట్ ద్వారా క్షణాల్లో చెల్లింపులు పూర్తయ్యేలా ఫ్లిప్‌కార్ట్ ఈ సరికొత్త సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు నేరుగా ఈ ఆధునిక సేవలను పొందవచ్చు. సీఎన్‌బీసీ టీవీ18 కథనం ప్రకారం.. ఈ బయోమెట్రిక్ ధృవీకరణ వ్యవస్థను అత్యంత పటిష్టంగా రూపొందించారు. దీనిలో ప్రధానంగా డివైజ్ బైండింగ్, కార్డ్ జారీ చేసే బ్యాంకు స్థాయిలో వెరిఫికేషన్ జరుగుతుంది. ఇలా చేయడం వల్ల చెల్లింపుల వేగం పెరగడమే కాకుండా ఆన్‌లైన్ మోసాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చు. మీ ఫోన్‌లో మీరు మాత్రమే యాక్సెస్ చేయగల సెక్యూరిటీ ఫీచర్లు ఉండటం వల్ల హ్యాకర్లు మీ ఖాతాలోకి ప్రవేశించడం దాదాపు అసాధ్యం. ఈ వినూత్న ప్రాజెక్టులో మూడు సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. పేయూ సంస్థ వ్యాపార లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ మౌలిక సదుపాయాలను పర్యవేక్షిస్తుంది. అదే సమయంలో ఖాతాదారుల వైపు నుంచి జరిగే బయోమెట్రిక్ వెరిఫికేషన్ ప్రక్రియను యాక్సిస్ బ్యాంక్ నిర్వహిస్తుంది. పేయూ అనుబంధ సంస్థ అయిన 'విబ్మో' (ఔఱఎశీ) సాంకేతిక సహకారంతో ˇహక్సిస్ బ్యాంక్ ఈ బాధ్యతలను అత్యంత సురక్షితంగా పూర్తి చేస్తం ది దేశంలో డిజిటల్ మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు సిమ్ స్వాప్ింగ్, ఓటీపీలను దొంగిలింˇడంతింటిˇ ఎద్ధత ం లద్వారా ప్ర జల ఖాతాల నుంచి డబ్బులు కాజేస్తున్నారు. ఇలాంటి ఆర్థిక నేరాలకు చెక్ పెట్టడానికే ఈ బయోమెట్రిక్ విధానం అస్త్రంగా ఉపయోగపడుతుంది. నేరుగా శరీర గుర్తింపు ఆధారంగా చెల్లింపులు జరుగుతాయి కాబట్టి, ఇతరులు మీ కార్డు వివరాలు తెలుసుకున్నా ఏమాత్రం ప్రయోజనం ఉండదు.



# కింగ్ @100లో జాయిన్ అయిన టబు



కింగ్ నాగార్జున 100వ మైల్ స్టోన్ ప్రాజెక్ట్ #King100 అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటోంది. దర్శకుడు రా. కార్తిక్ ఈ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతుండగా, నాగార్జున సినీ ప్రయాణానికి పర్ఫెక్ట్ సెలబ్రేషన్‌గా ఈ ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఈ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ తెచ్చేలా నటి టబు కీలక పాత్రలో జాయిన్ అయ్యారు. ఆమె ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొంటున్నారు. నాగార్జున, టబులది సూపర్ హిట్ కాంబినేషన్. ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. నాగార్జున--టబు కాంబినేషన్ లో 'నిన్నే పెళ్లాడతా', 'ఆవిడ మా ఆవిడే' వంటి విజయవంతమైన చిత్రాలు ప్రేక్షకులని అలరించాయి. 'శిశింద్రీ'లో కూడా ఆమె ప్రత్యేకంగా కనిపించారు. ఇప్పుడు #King100లో వీరి రీయూనియన్ మరోసారి ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయబోతుంది.

# రజినీకి విలన్‌గా డైరెక్టర్ శంకర్



సినిమాలు తీసే దర్శకులు తర్వాతి కాలంలో నటులుగా మారడం అనే ట్రెండ్ తమిళంలో ఎప్పటినుంచో ఉంది.ఇప్పుడీ లిస్టులో చేరిపోయాడు మెగా డైరెక్టర్ శంకర్. ఈయన ఏకంగా సూపర్ స్టార్ రజినీ కాంత్‌కే విలన్‌గా నటించబోతున్నట్టుగా న్యూస్ కోలీవుడ్‌లో హాట్ టాపిక్ గా మారింది . ఓ పక్క హీరోగా చేస్తూనే సినిమాలు నిర్మిస్తున్న కమల్ హాసన్.. సూపర్ స్టార్ రజినీ కాంత్‌తో ఓ సినిమాను నిర్మిస్తూ తాను కూడా వన్ ఆఫ్ ద లీడ్ చేస్తున్నారు . నెల్సర్ దిలీప్ కుమార్ ఈ సినిమాకు డైరెక్టర్. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ మొదలైన ఈ మూవీలో... ఇప్పుడు రజినీకి విలన్‌గా డైరెక్టర్ శంకర్ ఫిక్స్ అయినట్టు టాక్. తన సినిమాలోని క్యారెక్టర్లను.. కాస్త విచిత్రంగా.. డైనమిక్‌గా డిజైన్ చేసే డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్.. రజినీ విలన్ క్యారెక్టర్‌ను కూడా అలాగే డిజైన్ చేస్తున్నారట.అయితే ఆ క్యారెక్టర్ కున్న ఆర్క్ దృష్ట్యా ఆ రోల్‌ను డైరెక్టర్ శంకర్ చేస్తే బాగుంటుదని థింక్ చేసిన నెల్సన్.. వెంటనే ఆ స్టార్ డైరెక్టర్‌ని అప్రోచ్ అయ్యాడని.. రజినీ -- కమల్‌తో ఉన్న అనుబంధం దృష్ట్యా శంకర్ కూడా ఆ రోల్ చేసేందుకు ఓకే చెప్పాడని వినికిడి.



# #ChiruBobby2 లుక్ టెస్ట్ పూర్తి- ఫస్ట్ ఫోటో రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లితో కలిసి మెగాస్టార్ చేస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఖచీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్నారు. చజప్త్రఅతీబదీశీఎఎ2 చిత్రానికి సంబంధించిన లుక్ టెస్ట్ విజయవంతంగా పూర్తయింది. లుక్ టెస్ట్ చూస్తుంటే మెగాస్టార్ పవర్‌ఫుల్, స్ట్రైకింగ్ లుక్ లో కనిపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఇప్పటికే విడుదలైన హార్డ్ హిట్టింగ్ కాన్సెప్ట్ పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. చిరంజీవి కొత్త షేడ్‌లో కనిపించనున్నట్లు పోస్టర్ హింట్ ఇచ్చింది. 'వాల్తేర్ వీరయ్య' బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి-బాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మాస్ ఎంటర్టైన్మెంట్‌ను తనదైన స్టైల్‌లో అద్భుతంగా అందించే బాబీ కొల్లి, ఈసారి మెగాస్టార్ కోసం మరింత ఇంటెన్స్ క్యారెక్టర్‌ను డిజైన్ చేశారు. చిరంజీవి స్క్రీన్ ప్రెజెన్స్‌ను మరింత ఎలివేట్ చేసేలా స్క్రిప్ట్ సిద్ధమౌతోంది. ఈ కాంబో నుంచి హై-ఆక్టేన్ ఎంటర్టైన్మెంట్ ప్యాకేజ్ రాబోతుంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ముహూర్తం, రెగ్యులర్ షూటింగ్ వివరాలను మేకర్స్ ప్రకటించనున్నారు.





# దిగ్విజయంగా 15రోజులు పూర్తిచేసుకున్న 'గాలి' చిత్రం

సంధ్య ఫిలిమ్స్ పతాకకంపై శ్రీమతి రోజా రాణి సమర్పణలో చందా లక్ష్మీనారాయణ నిర్మాతగా, టి రాము కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వంలో నూతన నటినటులతో రూపొందించిన చిత్రం 'గాలి'. గత 30 సంవత్సరాలనుండి అనేక పాత్రలు పోషిస్తూ, నాటక రంగంలో నంది, గరుడ, ఆస్థిత్యం, వండర్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్, మరియు రేలంగి లాంటి మరెన్నో అవార్డులు అందుకున్న టి రాము మొట్టమొదటి సారిగా దర్శకత్వం వహించిన చిత్రం 'గాలి'. ఈ చిత్రం విడుదలై 15 రోజులు పూర్తి చేసుకుని మంచి ప్రేక్షాకాధరణ పొందుతూ థియేటర్స్ లో రన్ అవుతోంది. అమ్మవారికి కలిపురుషుడికి మధ్య జరిగే భీకర పోరాటమే ఈ 'గాలి' చిత్రం. దర్శకుడు రాము అద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

# రైతు మహిళ నిర్మించిన సినిమా



## స్పిరిట్

**8th** వండర్ సినిమా బ్యానర్ పై రవిబాబు సత్య ప్రకాష్, చిత్రం శీను, గడ్డం నవీన్, జూనియర్ రాజశేఖర్, సుజాత, మయూరి, డాలి నటీనటులుగా సిహెచ్ రవీంద్రనాథ్ దర్శకత్వంలో ఒక గొర్రెలు కాచుకునే భార్య భర్తల అయిన చిన్నబోయిన రైతు నర్సమ్మ వెంకటేశ్వర్లు కలిసి నిర్మించిన చిత్రం స్పిరిట్. వీరికి చదువు రాకపోయినా ఆర్టిస్టులను పెట్టుకుని తన కొడుకుతో తీసిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ప్రముఖ దర్శకులు వి.సముద్ర, నటులు నిర్మాత అశోక్ కుమార్, నిర్మాత రామ్ దాస్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నిర్మాత రామ్ దాస్ మాట్లాడుతూ..రైతులైన నర్సమ్మ, వెంకటేశ్వర్లు లు సినిమా తీసి మా దగ్గరకు వచ్చారు. కొడుకు నాతో మా అమ్మ కూలి పని చేసి కోటి రూపాయలతో సినిమా చేశాము అని చెపితే ఆశ్చర్యపోయి వాళ్ల మాటలకు నేను బెండ్ అయ్యాను. నేను చాలామంది గొప్ప వారిని చూశాను కానీ గత 25 ఏళ్లలో ఒక కూలి పని చేసి సినిమా తీసిన వారిలో నరసమ్మను మాత్రమే చూశాను అలాంటి డేరింగ్ డాషింగ్ నరసమ్మకు ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలి అలాగే తన ఊరిలో ఉన్న థియేటర్లో సినిమాతో పాటు తను పెట్టిన డబ్బులు రిటన్ వచ్చేలా చూస్తామని తెలియచేస్తున్నాను అన్నారు. చిత్ర నిర్మాతలు చిన్నబోయిన రైతు నర్సమ్మ, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..నాకున్న గొర్రెలను అన్ని అమ్ముకొని సినిమా తీశాము.అందరూ నన్ను ఎగతాళి చేసినా కూడా నేను పట్టించుకోలేదు. నా కష్టం చూసిన వారు మాత్రం నాకు ఫుల్ గా సపోర్టు చేశారు. ఇది నా ఒక్కరిది కాదు అందరి సినిమా. మనం అందరూ చూసి ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. చిత్ర దర్శకుడు సి. హెచ్. రవీంద్రనాథ్ మాట్లాడుతూ. అందరికీ తల్లిదండ్రులు జన్మనిస్తే నాకు మాత్రం జన్మతో పాటు మా పెద్దలు జీవితాన్ని కూడా ఇచ్చారు అది నేను జీవితాంతం మర్చిపోలేను అన్నారు.

Prajajwala Telugu Daily: Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI, (LATE) A. BHASKARA RAO, Adress : Plot no: H-142,Mahadevapuram Phase -3 Gajularamaram-I, Quthbullapur -Hyderabad -500055, prajajwala2026@gmail.com, Cell No. 9700070315, RNI No. APTEL 2010/33400